క్లుప్తంగా

ప్రజా సంక్షేమమే అజెండా



వృద్ధురాలిని పలకరిస్తున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలో 131వ రోజు 30వ డివిజన్‌లో కార్పొరేటర్ పప్పు ఉమా మహేశ్వరరావు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ వైఎన్‌వీ శివరావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలు, వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో నాని మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఏలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.700 కోట్ల వరకు నిధులు వెచ్చిస్తున్నట్టు చెప్పారు. విలీన గ్రామాల్లోని ప్రజలకు సురక్షిత తాగునీటి కోసం అమృత్ 2.0 పథకంలో రూ.361 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, తహసీల్దార్ బి.సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి



జగనన్న ఇళ్ల నిర్మాణంపై సమీక్షిస్తున్న తహసీల్దార్

ఏలూరు రూరల్ : గ్రామాల్లో చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి నిలపాలని తహసీల్దార్ జై శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఏలూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో జగనన్న ఇళ్ల నిర్మాణంపై సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమీక్షించారు. గ్రామాల్లో 348 ఇళ్లు బీఎల్, ఆర్ఎల్ స్థాయిలో ఉన్నట్టు చెప్పారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, ఐరన్, సిమెంట్ అందించాలని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణం మంజూరు చేయాలని అన్నారు. ఎంపీడీఓ బి.ప్రణవి మాట్లాడుతూ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. హౌసింగ్ డీఈ రమాకాంత్, ఏఈ లక్ష్మణ సచివాలయాల వారీగా సమాచారాన్ని అసిస్టెంట్లకు వివరించారు. లబ్ధిదారులకు అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఎంఎస్ఆర్ఈజీఎస్ ఏపీఓ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ సంక్షేమ దివస్

ఎస్పీ మేరిప్రశాంతి



ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా పోలీస్ శాఖలో సిబ్బంది సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తామని ఎస్పీ డి.మేరిప్రశాంతి అన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సంక్షేమ దివస్ శుక్రవారం నిర్వహించారు. డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రీవెన్స్ డేను చేపట్టామన్నారు. జిల్లాలోని వివిధపోలీస్ స్టేషన్లల్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హోంగార్డ్స్ ఎస్పీని కలిసి తమ సమస్యలపై వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. సిబ్బంది ప్రశాంతంగా తమ పనులు చేసుకునేలా చర్యలు చేపట్టామని తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్

జంగారెడ్డిగూడెం: మండలంలోని వేగవరంలో అదే గ్రామానికి చెందిన పి.నారాయణను అరెస్ట్ చేసి, 6 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు హెచ్‌సీ సీహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

అన్నదాతలకు అండగా సీఎం జగన్

- రైతు భరోసా రూ.18.30 కోట్ల జమ
- ఏలూరు మండలంలో 2,896 మందికి లబ్ధి

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. వ్యవసాయం నరకప్రాయం నుంచి పండుగ చేసిన ఘనత జగన్‌కే దక్కుతుంది. క్రమం తప్పకుండా సాగు సమయానికే రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం సొమ్ము జమ చేయడంతో వారు ఆనందంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో ఏలూరు రూరల్ గ్రామాల్లో 2,896 మంది రైతులకు రూ.18,30,34,500 రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి చేకూరింది. మేనిఫెస్టోలో ప్రకటించిన మొత్తం రూ.12,500 కంటే అదనంగా మరో 1000 జతచేసి మొత్తం రూ.13,500 అందించి రైతులకు అండగా నిలిచింది.

ఆర్బీకేల చేయూత

రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ సేవా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. ఏలూరు నగర కార్పొరేషన్ విలీన గ్రామాలతో పాటు రూరల్ గ్రామాల్లో 29 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. విత్తనాలు, ఎరువులతో పాటు పంట అమ్మకం సైతం కేంద్రాల ద్వారానే నిర్వహిస్తున్నారు. సాగులో యాంత్రీకరణ జోడిస్తూ రైతు సంఘాలకు సబ్సిడీపై యంత్ర పనిముట్లు అందిస్తున్నారు. ఎనిమిది సంఘాలకు చెందిన 40 మంది రైతులకు సుమారు రూ.60 లక్షలు ఖరీదు చేసే 8 ట్రాక్టర్లు అందజేశారు. ఇందులో రైతులు రూ.24 లక్షల సబ్సిడీ పొందడం విశేషం.



ప్రభుత్వ పథకాల ఫ్లెక్సీ ప్రదర్శిస్తున్న చొదిమెళ్ల రైతులు

రైతులు పొందిన లబ్ధి ఇలా..

గ్రామం	రైతులు పొందిన మొత్తం
మాదేపల్లి	రూ.1,30,61,500
మల్కాపురం	రూ.3,32,84,500
చాటపర్రు	రూ.1,39,94,600
చొదిమెళ్ల	రూ.2,39,62,000
తంగెళ్లమూడి	రూ.23,56,000
పోణంగి	రూ.2,41,73,000
శనివారపుపేట	రూ.5,04,500
జాలిపూడి	రూ.3,26,19,000
సత్రంపాడు	రూ.54,000
వెంకటాపురం	రూ.2,87,70,500
కొమడవోలు	రూ.70,21,000

క్రమం తప్పకుండా భరోసా నగదు జమ



ప్రభుత్వం ఏటా క్రమం తప్పకుండా సాగుకు ముందే భరోసా నిధులు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. ఏటా పథకం లబ్ధిదారులు సంఖ్య పెంచుతోంది. గ్రీవెన్స్‌లో రైతులు చేసిన ఫిర్యాదులను పరిశీలించి అర్హతున్న వారి వివరాలను అధికారులకు అందిస్తున్నాం. అనంతరం ప్రభుత్వం కొత్త లబ్ధిదారులకు సైతం పథకం అమలు చేస్తోంది.

– ఎ.జీవనసంధ్య, మండల వ్యవసాయ అధికారిణి

రైతుకు భరోసా



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా రైతు భరోసా పథకం అమలు చేస్తున్నారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా వచ్చిన డబ్బుతో వ్యవసాయం చేస్తున్నాను. ఈ పథకం రైతుల్లో ధైర్యం నింపింది. సాగు కోసం అప్పులు చేయాల్సిన పని లేదు. మా గ్రామంలో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసింది. దీంతో రైతులు ధైర్యంగా సాగుపై దృష్టి నిలిపారు.

– అంకం రామకృష్ణ, చొదిమెళ్ల

లాభసాటిగా వ్యవసాయం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రైతులు రుణపడి ఉంటారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వ్యవసాయం లాభసాటిగా మారింది. వ్యవసాయం చేయాలన్న ఆసక్తి రైతుల్లో పెరిగింది. వైఎస్సార్ రైతు భరోసా పథకం డబ్బుతో సాగుకు సరిపడా పెట్టుబడి అందిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. ప్రభుత్వం రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర ప్రకటిస్తుంది.

– తూతా నిరంజన్, మల్కాపురం

ఐక్యత విజయపథం పోస్టర్ విడుదల



పాదయాత్ర వాల్ పోస్టర్ విడుదల చేసిన జేఏసీ నాయకులు

ఏలూరు (టూటౌన్) : ఐక్యత విజయపథం పాదయాత్రను విజయవంతం చేయాని జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక నరసింహారావుపేటలోని ఎస్సీఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో పాదయాత్ర వాల్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. పేదరికం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోనూ పేదలందరినీ ఐక్యపర్చేందుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయకుమార్ నెల్లూర్లు జిల్లా తడ నుంచి తుని వరకు ఐక్యత విజయ పథం పేరుతో చేపట్టిన పాదయాత్ర ఈ నెల 2న ఏలూరు జిల్లా పెదపాడు మండం వసంతవాడకు యాత్ర చేరుకుంటుందని తెలిపారు. ఈ యాత్ర ఇప్పటికే ఆరు జిల్లాల్లో 1800 కిలోమీటర్లు కొనసాగిందన్నారు. కొల్లేరు ముద్దుబిడ్డ, ఏలూరు జిల్లా వాసి విజయకుమార్‌కు ప్రజలు ఘన స్వాగతం పలకాలని కోరారు. ఎస్సీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మెండెం సంతోష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో అబ్రహాం మాస్టారు, పాలిమేర హరికృష్ణ, డి.సుధీర్ కుమార్, నూకపెయ్యి కార్తీక్, ఎరికపాటి విజయ్, కాపుదాసి రవి, అశోక్, బోడా గంగాధర్, విజయపథం టీం సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్



ఏలూరు 40వ డివిజన్‌లో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన పార్టీ జిల్లా కోశాధికారి మైబాబు, ఏఎంసీ చైర్మన్ చిరంజీవులు, క్లస్టర్-3 మహిళా అధ్యక్షురాలు స్రవంతి



పవరుపేట సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్లు శ్రీనివాస్, సుధీర్‌బాబు, కార్పొరేటర్ సుమన్

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని క్యాడర్‌లో జోష్‌ను నింపారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. పవరుపేట 34వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్లు శ్రీనివాసరావు, సుధీర్‌బాబు వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పేదలందరికీ మేలు జరిగిందని వారు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, మహిళా నాయకురాలు గుడిదేశి లక్ష్మి శారద, సాంబ తదితరులు ఉన్నారు.

- 40వ డివిజన్‌లో జగనన్నే మా నమ్మకం - వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ క్లస్టర్-3 అధ్యక్షుడు మంచెం మైబాబు, క్లస్టర్-3 మహిళా అధ్యక్షురాలు తుమరాడ స్రవంతి, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, యువజన విభాగం అధ్యక్షుడు ఈదుపల్లి పవన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. రూ.33 కోట్ల సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ సాసుపల్లి యుగంధర్ ప్రసాద్, మహిళా సమాఖ్య టూటౌన్ అధ్యక్షురాలు అమీనా అన్సారీ తదితరులు ఉన్నారు.
- 17వ డివిజన్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్-1 పార్టీ అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్, క్లస్టర్-1 మహిళా అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీదేవి, జేసీఎస్ కన్వీనర్ మోటమర్రి సదానందకుమార్, కార్పొరేటర్ పాము పద్మ, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ బోర్డును ప్రారంభించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు తనకంటూ గుర్తింపు తెచ్చిన ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని, ఎన్నికల కోసమే రాజకీయాలు చేయడం తప్ప, ప్రజలకు చేసిందేమి లేదని వారు వివరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసి చూపించారని చెప్పారు. కార్యక్రమంలో క్లస్టర్-3 మహిళా ఉపాధ్యక్షురాలు మంగమ్మ, విజయ్, పాము సామ్యూల్, ఏడుకొండలు, సుదర్శిని, లబ్ధిదారులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



ప్రత్తికోళ్లలంకలో పర్యటిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రత్తికోళ్లలంకలో వై ఏపీ నీడ్స్ జగన్

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలం కొల్లేరు గ్రామం ప్రత్తికోళ్లలంకలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామ కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రభుత్వం నుంచి రూ.కోట్లు మంజూరు చేయించి కొల్లేరు గ్రామాల్లో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ క్లినిక్, ఓవర్‌హెడ్ ట్యాంక్, పైప్‌లైన్, సీసీరోడ్లు, డ్రెయినేజీతో పాటు పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టారని వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. గత ప్రభుత్వం ఎన్నడూ కొల్లేరు గ్రామాలను అభివృద్ధి చేయలేదని కొల్లేరు నాయకుడు ముంగర సంజీవ్‌కుమార్ ఆరోపించారు. కొల్లేరు అభివృద్ధి అబ్బయ్యచౌదరి ఘనతే అన్ని అన్నారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కొనసాగాలంటే మరోసారి కొఠారు అబ్బయ్యచౌదరిని, జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ మండల కొండలరావు, వైస్ ఎంపీపీ బలే సత్యప్రసాద్, పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలందరికీ పక్కా గృహాల కల్పనే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో పేదలందరికీ పక్కా గృహాలు ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, జగనన్న ఇళ్ల కాలనీల్లో నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఏలూరు నియోజకవర్గంలో 33 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. జగనన్న కాలనీల లేఅవుట్లల్లో ముందుగా నిర్దేశించిన మేరకు పక్కా ప్రణాళికతో నిర్మాణాలు ముందుకు సాగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. పునాది స్థాయి దాటిన ఇళ్లన్నీ రెండు నెలల్లో పూర్తి చేయాలన్నారు. ప్రతి లేఅవుట్‌లోనూ కార్యాలయం ఏర్పాటు చేసి పనులను పర్యవేక్షించేందుకు సిబ్బంది నియమించాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇళ్లనిర్మాణ పనులు పలు చోట్ల మందకొడిగా సాగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీల్లో పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమీక్షలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్ ఎం.సుధీర్‌బాబు, గృహనిర్మాణ శాఖ పీడీ రవికుమార్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, తహసీల్దార్ బి.సోమశేఖర్, మెప్మా పీడీ బి.ఇమ్మానియేల్, కాంట్రాక్టర్లు, హౌసింగ్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధించి పురోగతిపై శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాని అధికారులతో సమీక్షించారు. ఇటీవల 14వ డివిజన్‌లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రజల అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో రూ.40 లక్షలు విలువైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను ఆమోదించారు. పనుల టెండర్లను పిలిచి త్వరలో ప్రారంభించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, పార్టీ నాయకులు దారపు తేజ, నగర పాలక సంస్థ అధికారులున్నారు.

మెరుగైన సేవలకు చర్యలు

ఏలూరు (టూటౌన్): ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు తమ బ్యాంకు కృషి చేస్తుందని కనకమహాలక్ష్మి బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. బ్యాంకు రజతోత్సవాల సందర్భంగా స్థానిక ఏలూరు బ్యాంక్ శాఖ ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ బ్యాంకు ప్రారంభించి నేటికి 24 ఏళ్లు పూర్తయిందని, వివిధ జిల్లాల్లో 28 శాఖలు ఏర్పాటు చేశామని తెలిపారు. తమ బ్యాంకు రూ.1326 కోట్ల వ్యాపారంతో అర్బన్ కోఆపరేటివ్ రంగంలోనే ముందంజలో ఉందని చెప్పారు. బ్యాంకు డైరెక్టర్ సీపీ రామారావు, మాజీ ఎంపీ మాగంటి బాబు, అంబికా గ్రూప్స్ యజమాని అంబికా రాజా, కొలు రైతుల సంఘం జిల్లా నాయకులు గండి రాజా మాట్లాడారు. పలువురు ఖాతాదారులను చైర్మన్ రాంబాబు సత్కరించారు. బ్యాంకు డైరెక్టర్ బంగారు పుల్లయ్య, ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.శ్యామ్ కిషోర్, రీజనల్ మేనేజర్ జాస్తి మురళి, ఏలూరు శాఖ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

టెండర్ల ఆహ్వానం

ఏలూరు (టూటౌన్): జిల్లా ఉపాధి కార్యాలయం నుంచి జిల్లాలో జాబ్ మేళాలు నిర్వహించే ప్రాంతాల్లో నిర్వహణ సదుపాయాల కల్పనకు గుత్తేదార్ల నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు నెలకు నాలుగు జాబ్ మేళాలు నిర్వహిస్తామని, మినీ జాబ్ మేళా నిర్వహణకు రూ.5 వేలు, మెగా జాబ్ మేళాకు రూ.30 వేలు వరకు అర్హత ఉందని పేర్కొన్నారు. గుత్తేదార్లు ఈ నెల 10 లోగా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్లు 91820 05067, 94944 90990లో సంప్రదించాలని కోరారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శివప్రసాద్

ఏలూరు (టూటౌన్): ఏలూరు కొత్త బస్టాండ్ ఇన్‌సైడ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్, ఓనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శివప్రసాద్ ఎన్నికైనట్టు చెప్పారు. స్థానిక జూట్ మిల్లు సెంటర్‌లోని ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో ఆటో యూనియన్ అధ్యక్ష ఎన్నిక శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ రెండేళ్లకోసారి ఇఫ్టూ అనుబంధ ఏలూరు బస్టాండ్ ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని, గత సంఘం కాలపరిమితి నవంబరు 30తో ముగిసిందని చెప్పారు. బ్యాలెట్ ద్వారా నిర్వహించిన పోలింగ్‌లో మొత్తం 87 ఓట్లకు 82 పోలయ్యాయని, శివరావు శివప్రసాద్‌కు 40 ఓట్లు, తుమ్మరోతు శ్రీనివాసరావుకు 27, బొడుగు వెంకన్నకు 13 ఓట్లు, చెల్లని రెండు ఓట్లు ఉన్నట్టు తెలిపారు. ఇఫ్టూ ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక హక్కుల రక్షణకు కొత్త అధ్యక్షుడు పనిచేయాలన్నారు. ఇఫ్టూ నగర అధ్యక్షుడు కాకర్ల అప్పారావు, నాయకులు దూళ్ల వీరినాయుడు, భద్రం, నూకరాజు, పల్లి గంగరాజు, రమణ, కాకినాని, కాకర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తున్న బద్దా వెంకట్రావు

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	30
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	35
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	32
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	10
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	13
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	27
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	19
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	18
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	32
ఏలూరు -తిరుపతి	16.00	4830	32



రంచన్‌గా పింఛన్

ప్రతినెలా ఒకటో తేదీ రాగానే అవ్వా తాతలు ఎటువంటి ఇబ్బంది పడకుండా తెల్లవారుజామునే ఇంటి ముందుకొచ్చి చిరునవ్వుతో పలకరించి పింఛన్ అందిస్తున్నారు వలంటీర్లు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 2,78,519 మంది పెన్షనర్లకు రూ.77.30 కోట్లు విడుదల చేసింది శుక్రవారం రాత్రి 9.30 గంటల వరకు 81 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయింది. 2,25,887 మందికి రూ.62.67 కోట్లు అందజేశారు. శుక్రవారం ఏలూరులో కొత్తపేటలో నివాసం ఉంటున్న వాసాది సత్యవతికి పింఛన్ అందిస్తున్న దృశ్యమిది.

– సాక్షి ఫొటో గ్రాఫర్/ఏలూరు